ప్రజాశక్తి
సోమవారం 18 మార్చి 2024
7

అల్లూరి సీతారామరాజు

రాజకీయ పార్టీల ఫ్లెక్సీల తొలగింపు

ఫ్లెక్సీలను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

ప్రజాశక్తి-మారేడుమిల్లి: సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించిన నేపథ్యంలో కోడ్ అమలుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మండలంలో వివిధ రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పంచాయతీ అధికారులు, సిబ్బంది తొలగించారు. ఎన్నికల కోడ్ అమలు చేయాలని ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు, ఉన్నతాధికారుల సూచనలో ఫ్లెక్సీలన్నీ తొలిగించామని పంచాయతీ కార్యదర్శి పి విజయ్ కుమార్ తెలిపారు. ఫ్లెక్సీల తొలగింపునకు ప్రజలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులి స్వచ్ఛందంగా సహకరించాలని కోరారు.

నేటి నుంచి టెన్త్ పరీక్షలు

◆జిల్లాలో 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు ◆హాజరు కానున్న 12,051 మంది విద్యార్థులు

ప్రజాశక్తి-పాడేరు, పాడేరు టౌన్:

జిల్లాలో ఈనెల 18 నుంచి 30వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయి. జిల్లాలో 12,051 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. వీరిలో 10,986 మంది విద్యార్థులు రెగ్యులర్ వారు కాగా, 1,065 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 5,066 మంది బాలురు, 5,920 బాలికలు ఉన్నారు.

జిల్లాలో పది పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. పరీక్షల నిర్వహణకు 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 16 'ఎ' కేటగిరీ కేంద్రాలు, 38 'బి' కేటగిరీ కేంద్రాలు, 11 'సి'కేటగిరీ కేంద్రాలు ఉన్నాయి. ప్రశ్న పత్రాలు, స్టోరేజీ కోసం 22 పోలీస్ స్టేషన్ పాయింట్లను ఏర్పాటు చేశారు. 10 రూట్‌లు ఏర్పాటు చేసి, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించారు. 65 పరీక్షా కేంద్రాలకు 65 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 65 డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లను నియమించారు. ప్రతీ కేంద్రంలోనూ అన్ని రకాల మౌలిక వసతులు కల్పించారు.

జిల్లాలో ఓపెన్ స్కూల్స్ నుండి పదో తరగతి 1,792 మంది, ఇంటర్ 2,189 మంది మొత్తం 3981 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. పదవ తరగతికి పాడేరు డివిజన్‌లో ఆరు, రంపచోడవరం డివిజన్ లో మూడు కేంద్రాలు, ఇంటర్మీడియట్‌కు పాడేరు డివిజన్లో నాలుగు, రంపచోడవరం డివిజన్‌లో ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

పాడేరు డివిజన్లోని 106 గిరిజన సంక్షేమ ఆశ్రమ, గురుకుల పాఠశాలల నుంచి ఈ ఏడాది 5,014 మంది గిరిజన విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరవుతున్నారు. ఇందులో 2,789 మంది బాలికలు, 2,225 మంది బాలురు టెన్త్ పరీక్షలు రాస్తున్నారు. ఆశ్రమ పాఠశాలలో 20 పరీక్ష కేంద్రాల గురుకులాల్లో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పది పరీక్షల నిమిత్తం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. లోచలిపుట్టులోని నంబర్ వన్ స్కూల్లో కొత్తగా ఈ ఏడాది పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు.

సెల్ ఫోన్లు నిరాకరణ

పరీక్ష కేంద్రాల్లో నో సెల్ ఫోన్ జోన్లుగా ప్రకటించారు. పరీక్షల సిబ్బందికి కూడా ఈ నిబంధన వర్తిస్తుంది. చివరకు కేంద్రాలు తనిఖీ చేసే సమయంలో విద్యాశాఖ అధికారులు కూడా సెల్ ఫోన్ లు పరీక్షా కేంద్రాల బయట ఉంచాలి. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే సస్పెండ్ చేస్తారు. పేపరు లీక్ చేసేందుకు ప్రయత్నిస్తే ఉద్యోగం నుంచి తొలగిస్తారు.

ముంచంగిపుట్టు:

మండలంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు, బాలికల, కేజీబీవీ పాఠశాలల్లో 461మంది పదవ తరగతి పరీక్షలకు హాజరు కానున్నారు. గిరిజన సంక్షేమ బాలురు 1, బాలికలు 1, జోలాపుట్టు జడ్పీ హైస్కూల్ లలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. పరీక్ష గదులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

సౌకర్యాలు కల్పించాలి :ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-పాడేరు:ఏజెన్సీలో పది పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ కోరారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర వైద్య ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంచాలని కోరారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కార్తీక్ శ్రీను. మాట్లాడుతూ, లక్ష్యాన్ని చేరేవరకు పోరాడి గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు రాధ పాల్గొన్నారు.

పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

-జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు

ప్రజాశక్తి-పాడేరు: జిల్లాలో పది పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు వెల్లడించారు. పది పరీక్షల ఏర్పాట్లపై ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ప్రశాంతంగా పది పరీక్షలను నిర్వహించేందుకు నిఘా ఏర్పాట్లతో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ పోలీస్ అమల్లో ఉంటుందని చెప్పారు. పోలీస్ బందోబస్తుతో పాటు అన్ని మండల కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ కూడా ఉంటుందని చెప్పారు నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లతోపాటు 11 సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. 65 పరీక్షా కేంద్రాల్లో 634 మంది ఇన్విజిలేటర్లను నియమించామని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో వసతుల ఏర్పాట్లపై త్రీ మ్యాన్ కమిటీలతో పరిశీలన నిర్వహించి అవసరమైన చోట బెంచీలు, తాగునీరు, శానిటేషన్ వంటి ఏర్పాట్లు వైద్య సేవల కల్పన వంటి చర్యలు తీసుకున్నామని చెప్పారు.

నాటు తుపాకీ అప్పగింత

ఎస్ఐ రామకృష్ణకు నాటుతుపాకీని అప్పగించిన రామదాసు

ప్రజాశక్తి -సీలేరు: జికె.వీధి మండలం సీలేరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాలికొండ పంచాయతీ ఆకులూరి గ్రామానికి చెందిన పాంగి రామదాసు తన వద్దనున్న నాటు తుపాకిని ఆదివారం స్వచ్ఛందంగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి అప్పగించినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలపారు. అల్లూరి జిల్లా ఎస్‌పి తుహిన్‌సిన్హా, చింతపల్లి ఎఎస్‌పి ప్రతాప్ శివకిశోర్ పిలుపు, ఆదేశాల మేరకు నాటు తుపాకి కలిగి ఉన్న గిరిజనులు వాటిని నిర్దేశిత గడువులోగా పోలీసులకు అప్పగించాలని కోరగా, దానికి స్పందించి రామదాసు తన వద్దనున్న తుపాకిని అప్పగించడంపై ఎస్ఐ రామకృష్ణ ప్రశంసించారు. ఇంకా ఎవరి వద్దనైనా నాటుతుపాకులు, తపంచాలు కలిగి వుంటే వాటిని వెంటనే పోలీసులకు అప్పగించాలని కోరారు. గడువు దాటిన తర్వాత నిర్వహించిన తనిఖీల్లో తుపాకులతో పట్టుబడితే కఠినశిక్షలకు గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు.

పార్టీ బలోపేతానికి సమిష్టి కృషి



మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరాజు

ప్రజాశక్తి - కొయ్యూరు : మండలంలోని బూదరాళ్ల గ్రామంలో మండల నాయకులతో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అందరం కలిసికట్టుగా పనిచేసి, పార్టీని బలోపేతం చేయడంతోపాటు, వైసిపి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా విస్తృతం ప్రచారం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, జెడ్‌పిటిసి వారా నూకరాజు, వైస్ ఎంపిపిలు అప్పన్న వెంకటరమణ, అంబటి నూకలమ్మ, ఎఎంసి చైర్మన్ రాజులమ్మ, ఎస్‌టి సెల్ రాష్ట్ర కార్యదర్శి, చింతపల్లి మాజీ ఎంపీపీ వంతాల బాబూరావు, సంయుక్త కార్యదర్శి కూడ సురేష్ కుమార్, గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు గొట్టేటి మహేష్, ట్రైకార్ డైరెక్టర్ సుమర్ల సత్యవతి, పిఎసిఎస్ చైర్మన్ సుమర్లా సూరిబాబు, ఎంపిటిసి బిడిజన అప్పారావు, పొట్టిక పోతురాజు, బండి సుధాకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముసలి నాయుడు, ప్రచార కమిటీ అధ్యక్షులు ధోనీ బాబ్జీ, సర్పంచులు: రాజకుమారి, చందు, కురుజు పెంటమ్మ, సెగ్గే నూకరాజు, శోభన్, సత్యనారాయణ, పొడుగు అచ్యుత్, జల్లి సుధాకర్, గాడి సత్యనారాయణ, సూరిబాబు, గాడి అచ్చిరాజు, రామరాజ్యం, వనంభాబు, వేమాలా రమణ, బాలరాం బుజ్జి, రవి, సావిత్రి, దిలీప్, శేఖర్, గోకిరి చిన్న, బాలరాజు, కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పటిష్టంగా అమలు చేయండి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విజయ సునీత ఆదేశం

ప్రజాశక్తి-పాడేరు: జిల్లాలోని నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం విజయ సునీత ఆదేశించారు. ఆదివారం జిల్లాలోని పాడేరు, అరకు, రంపచోడవరం నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శనివారం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో అదే రోజు నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల్లోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలలో రాజకీయ నాయకుల ఫోటోలను, చిత్రాలను, ఫ్లెక్సీలను, బ్యానర్లను తొలగించాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు, పబ్లిక్ ప్రదేశాలలో రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించాలని స్పష్టం చేశారు. జాతీయ నాయకుల విగ్రహాలకు మినహా మిగిలిన అన్నింటికీ ముసుగులు వేయాలని, అంబులెన్సులు, ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలపై ఉన్న ఫోటోలను తొలగించాలని లేదా మూసివేయాలని కలెక్టర్ సూచించారు. త్వరలో నామినేషన్ల ప్రక్రియ మొదలుకానున్న నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. లయన్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వ లైన్స్ బృందాలు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యటనలు జరిపి తగు నివేదికలు అందించాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ ఎం.పద్మావతి, ఎంసి సి నోడల్ అధికారి శివయ్య, ప్రత్యేక కలెక్టర్ పి అంబేద్కర్, రంపచోడవరం, పాడేరు, అరకు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ప్రశాంత్ కుమార్, వి.అభిషేక్, భావన వశిష్ఠ్ పాల్గొన్నారు.

హాజరైన ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు

మే 19 నుంచి మోదకొండమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి-పాడేరు: మన్యం ప్రజల ఇలవేల్పు మోదకొండమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవములు పాడేరులో ఈ ఏడాది మే నెల 19, 20, 21, తేదీల్లో నిర్వహించేందుకు నిర్ణయించినట్లు మోదకొండమ్మ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు వెల్లడించారు అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో ఉత్సవాల నిర్వహణపై తేదీలు ఖరారు చేసేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులతో ఆదివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ఏటా నిర్వహిస్తున్న మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలను అతి వైభవంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సహకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, సభ్యులు, ఉద్యోగ వర్తక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి -జి.మాడుగుల :మండలంలో పాలమామిడి బ్రిడ్జి వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాలు.. చింతపల్లి మండలం కొమ్మంగి పంచాయతీ పెద్దూరు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు, ఓ మహిళ పాడేరు వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. తమ్మంగుల నుంచి ఓ యువకుడు వస్తూ రెండు బైకులు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయాలపాలయ్యారు. 108 అంబులెన్స్‌లో పాడేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

వైసిపి అభ్యర్థుల ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి-చింతపల్లి: అరకు పార్లమెంట్, అరకు, పాడేరు శాసనసభ స్థానాలకు వైసిపి అభ్యర్థులుగా చెట్టి తనుజారాణి, రేగం మత్స్యలింగం, మత్స్యరాస విశ్వేశ్వరరాజులను అధిష్టానం ప్రకటించడం హర్షనీయమని వైసిపి అరకు పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి జల్లీ సుధాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ జల్లి హోలియా రాణి దంపతులు తెలిపారు. స్థానిక అంబేద్కర్ కాలనీలో వైసిపి శ్రేణులతో కలిసి వారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించిందన్నారు.మునుపెన్నడూ లేని విధంగా 175 స్థానాలకు 175 స్థానాలు కైవశం చేసుకోవాలనే లక్ష్యంతో 175 స్థానాలను ఒకేసారి ప్రకటించించడం హర్షణీయమన్నార ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కేక్‌ను కట్ చేస్తున్న నాయకులు

నాటుపడవ బోల్తా : ఒకరు మృతి

- ప్రాణాలతో బయటపడ్డ నలుగురు గిరిజనులు
- కురుమనూరు సంతకు వెళ్లి వస్తుండగా సీలేరు నదిలో ఘటన

మృతదేహాన్ని వెలికితీసిన ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

సీమయ్య మృతదేహం

ప్రజాశక్తి -సీలేరు: ఆంధ్ర,ఒడిశా సరిహద్దు సీలేరు నదిలో నాటుపడవ బోల్తా పడి ఒకరు మృత్యువాత పడిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు శనివారం సాయంత్రం జరిగిన ఘటనకు సంబంధించి ఒడిశా పోలీసులు తెలిపిన వివరాలివి.

మల్కనగిరి జిల్లా చిత్రకొండ పోలీస్‌స్టేషన్ పరిధి కురుమనూరు పంచాయతీ గిల్లా మాడుగులు గ్రామానికి చెందిన మజ్జి సీమయ్య (40)తోపాటు అదే పంచాయతీకి చెందిన మరో నలుగురు గిరిజనులు అల్లూరి జిల్లా మంగంపాడు శనివారం సంతకు వెళ్లారు. సంతలో నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి, తిరిగి నాటుపడవలో సీలేరు నదిపై వస్తుండగా, ప్రమాదవశాత్తు నాటుపడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు ఈతతో సురక్షితంగా ఒడ్డుకుచేరుకోవడంతో ప్రాణాలతో బయట పడ్డారు. అయితే సిమయ్య ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృత్యువాత పడ్డాడు.

నాటు పడవ బోల్తా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను రంగంలోకి దింపి ఫైబర్ బోట్లుతో గాలింపు చర్యలు చేపట్టారు. నవగుడ సమీపంలో సిమ్మయ్య మృతదేహం లభ్యమైంది. కురుమనూరు పంచాయతీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దల సమక్షంలో శివ పంచనామా నిర్వహించారు. అనంతరం మతదేహాన్ని ఆసుపత్రికి తీసుకెళ్లి, పోస్టుమార్టం అనంతరం ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులకు అప్పగించామని ఒడిస్సా పోలీసులు తెలిపారు. సీమయ్య మృతితో అతని స్వగ్రామలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఎన్నికల విధుల్లో అపశృతి!

- కటౌట్ తొలగిస్తుండగా విద్యుదాఘాతంతో సచివాలయ ఉద్యోగి దుర్మరణం

మృతుడు చిరంజీవి (ఫైల్‌ఫొటో)

మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు, గ్రామస్తులు

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఎన్నికల విధుల్లో అపశృతి చోటుచేసుకుంది. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఫ్లెక్సీలను తొలగిస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కొత్తపెంట గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంటు డెక్క చిరంజీవి(34) దుర్మరణం చెందాడు. దేవరాపల్లి మండలం ములకలాపల్లిలో ఆదివారం ఉదయం చోటుచేసుకున్న విషాధ ఘటనకు సంబంధించి కుటుంబసభ్యులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలివి. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో గ్రామాల్లోని రాజకీయ పార్టీల ఫెక్సీలను ఆదివారం ఉదయం 10 గంటలలోగా తొలగించి ఫొటోలను పంపించాలంటూ గ్రామ సచివాలయ ఉద్యోగులపై రెవెన్యూ అధికారులు ఆదేశించారు. లేకుంటే చర్యలుంటాయని హుకుం జారీ చేయడంతో గ్రామాల్లో కటౌట్లు, ఫ్లెక్సీల తొలగింపు పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగా కొత్తపెంట సచివాలయ పరిధిలోని ములకలాపల్లిలో కటౌట్లు తొలగించేందుకు తన స్నేహితుడు దాసరి శ్రీనుతో చిరంజీవి ఆదివారం ఉదయం 8 గంటలకే అక్కడికి చేరుకున్నాడు. అప్పటికే విఆర్‌ఓ రాంబాబు, ఇంజనీరింగ్ అసిస్టెంటు చంటి తదితరులు చేరుకోగా, పాలకేంద్రానికి ఆనుకుని పొలం గట్టుపై స్తంభానికి కట్టిన ఐరన్ ఫ్రేముతో పొడువుగా ఉన్న కటౌట్‌ను చిరంజీవి తొలగిస్తుండగా, అది విద్యుత్ వైర్లుకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై కిందపడిపోయాడు. అక్కడున్నవారు సపర్యలు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. వైద్య సిబ్బంది పరీక్షించి, మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి తల్లి కృష్ణమ్మ, భార్య హేమలత, పిల్లలు చేతన్, ఇషాన్ ఉన్నారు. మృతుడి భార్య హేమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నాగేంద్ర తెలిపారు.

మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. ఘటనా స్థలికి ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చేరుకుని, మృతుని కుటుంబాన్ని ఓదార్చారు. ఘటనపై కొత్తపెంట సర్పంచ్ రొంగలి వెంకటరావు, వైసిపి నాయకులు కొండలరావు, ఎంపిడిఒ సుబ్బలక్ష్మి, తహసీల్దారు జి.లక్ష్మీ నారాయణలను అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఫోనులో కోరారు.

వైసిపి నేతల సమావేశం

ప్రజాశక్తి-డుంబ్రిగుడ : మండలంలోని తూటంగి పంచాయతీలో 'మేము సిద్ధం మా బూత్ సిద్ధం' కార్యక్రమాన్ని ఆదివారం వైసిపి మండల అధ్యక్షుడు సిహెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పంచాయతీలోని బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ పలు పథకాలను అమలు చేశారని, బూత్ కమిటీ సభ్యులు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ ఎంపీటీసీ రామారావు, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మొద్దు, నాయకులు బి.సింహాచలం, సుమన్, నరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'వైద్య సిబ్బందిపై వేధింపులు తగవు'

ప్రజాశక్తి-విఆర్ పురం : రేఖపల్లి పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న వైద్యసిబ్బందిని వైద్యాధికారులు రోజారమణి, అనిల్‌కుమార్ వేధింపులకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికివచ్చిందని, దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఎఎస్‌పి ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం రేఖపల్లి పిహెచ్‌సిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడతూ, సిబ్బంది మధ్య వివక్షత చూపడం, దుర్భాషలాడడం వంటి చర్యలకు వైద్యాధికారులు పాల్పడడం బాధాకరమన్నారు. ప్రశ్నించేవారికి షోకాజ్ నోటీసులిస్తున్నారని ఆరోపించారు. దీనిపై వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సోడె సత్యనారాయణ, సోడె శ్రీనివాస్, పాయం పట్టాభిరామరారావు, చంద్రమ్మ, బూబమ్మ. పాల్గొన్నారు.

ప్రజాగళం సభకు తరలిన నేతలు

ప్రజాశక్తి-రంపచోడవరం : చిలకలూరిపేటలో జరిగే ప్రజాగళం సభకు రంపచోడవరం నియోజకవర్గం నుంచి ఎన్‌డిఎ భాగస్వామ్యంలో బిజెపి, టిడిపి, జనసేన పార్టీలకు చెందిన నియోజకవర్గం కన్వీనర్ ఈకా బుల్లికొండలు దొర, జిల్లా ప్రధాన కార్యదర్శి సోళ్ళ బొజ్జిరెడ్డి ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. రంపచోడవరం డివిజన్‌లోని ఏడు మండలాల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు నరమాల శ్రీను, జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి, కుంజం వెంకటేశ్వర్లు, తుర్రం బాబూరావు, డివిడి ప్రసాద్, మండలకమిటీ నాయకులు వెళ్లారు.

కేంద్ర పోలీసు బలగాల కవాతు

ప్రజాశక్తి- కె.కోటపాడు : శాంతియుత ఎన్నికలకు ప్రజలకు భరోసానిచ్చేందుకు ఆదివారం కె కోటపాడు చౌడువాడ గ్రామాల్లో కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. స్థానిక సిఐ స్వామినాయుడు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. రెచ్చగొట్టే ప్రకటనలు, ఎన్నికల కోడ్ ఉల్లంఘన, ఎన్నికలను ప్రభావితం చేసే చర్యలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కె కోటపాడు, ఏ కోడూరు ఎస్ఐలు లక్ష్మీనారాయణ, జె.రమేష్, ఎఎస్ఐ రాముడు పాల్గొన్నారు.

కవాతు చేస్తున్న పోలీసులు

కూర్మన్నపాలెం - దువ్వాడ రోడ్డుపై నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

రోడ్ల దుస్థితిపై సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-ఉక్కునగరం : కూర్మన్నపాలెం నుంచి దువ్వాడ రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన ఆ రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ బి.గంగారావు మాట్లాడుతూ, కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని పన్నుల రూపంలో వసూలు చేసుకుంటున్న ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. నిత్యం వేలాదిమంది కూర్మన్నపాలెం మీదుగా దువ్వాడ రైల్వే స్టేషన్‌కు వెళుతుంటారని తెలిపారు. అధ్వానంగా తయారైన ఈ రోడ్ల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. అధ్వానంగా ఉన్న రోడ్ల పక్కనే ఎలాంటి రక్షణ లేకుండా డ్రైనేజీ ఉందని తెలిపారు. వెంటనే ఈ రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె.అయోధ్యరాం, యు.రామస్వామి, పి.శ్రీనివాసరాజు, యు.వెంకటేశ్వరరావు, దత్తాత్రేయరాజు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న అదీప్‌రాజు అనుచరులు

ఎమ్మెల్యే అదీప్ రాజు ప్రచారం

ప్రజాశక్తి-పెందుర్తి : పెందుర్తి నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా ఎమ్మెల్యే అదీప్‌రాజు పేరు ఖరారు కావడంతో ఆదివారం మీనాక్షి కల్యాణమండపం నుంచి పెందుర్తి కూడలి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదీప్‌రాజు మాట్లాడుతూ, జగన్మోహన్‌రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభిమానులు, కార్యకర్తలు తనను గెలిపించాలని కోరారు.

ప్రచారంలో భాగంగా రోడ్డులో ఆగి ఉన్న ఒక కారును కొంతమంది కార్యకర్తలు ఢీకొట్టారు. దీనిపై కారు యాజమాని ప్రశ్నించడంతో ఆయనపై వైసిపి కార్యకర్తలు తిరగబడ్డారు. అక్కడ ఉన్న పోలీసులు వచ్చి వివాదాన్ని సద్దుమణిగించారు

మురికివాడల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేయాలి

ప్రజాశక్తి -ములగాడ : మురికివాడల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రజా చైతన్యానికి స్వచ్ఛంద సంస్థలు కృషిచేయాలని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయాదేవి పిలుపునిచ్చారు. సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల యూనిట్ -1, 2 ఆధ్వర్యాన ఇందిరా కాలనీ, బర్మా కాలనీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరాల్లో ఆదివారం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్య, వైద్యం, రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సౌకర్యం తదితరాలపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని, వాటి కల్పనకు స్వచ్ఛంద సంస్థలు, విద్యావంతులు ప్రభుత్వానికి చేయూతనివ్వాలని కోరారు. 'మురికివాడలు- సమస్యలు- పరిష్కారాలు' అనే అంశంపై ఆమె ప్రత్యేక ప్రసంగం చేశారు. అంతకుముందు వాలంటీర్లు గ్రూపులుగా ఏర్పడి ఇందిరా కాలనీ, బర్మా కాలనీలో వివిధ ప్రాంతాలను సందర్శించి, సామాజిక సమస్యలను తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకోవడం వల్ల విద్యార్థుల వ్యక్తిత్వం వికసిస్తుందని, వారు నాయకులుగా తయారవుతారని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు ఎ.సంధ్యారాణి, ఎన్.నదియా పాల్గొన్నారు.

ధన్యజీవి అప్పలస్వామి

సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు

ప్రజాశక్తి- ములగాడ : దుర్గానగర్ గ్రామ ప్రజలకు ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు, కుళాయిలు, రోడ్లు, వీదిలైటు సమస్యలపై పనిచేసి, వారి మనస్సులో ధన్యజీవిగా తియ్యాల అప్పలస్వామి నిలిచారని వక్తలు కొనియాడారు. ఇటీవల మృతిచెందిన తియ్యాల అప్పలస్వామి సంస్మరణ సభను 62వవార్డు దుర్గానగర్‌లో ఆదివారం నిర్వహించారు. అప్పలస్వామి చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు యువిఎస్ఎన్.వర్మ పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం దుర్గానగర్ శాఖ కార్యదర్శి పి.అర్జునరావు అధ్యక్షతన జరిగిన సభకు సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి మరడాన జగ్గునాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అప్పలస్వామి కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి ప్రాణం విడిచే వరకు పనిచేశారన్నారు. సిపిఎం పద్ధతుల్లోనే జెండా కప్పి అంత్యక్రియలు జరపాలని భార్యకు, కుమార్తెలు, అల్లుళ్లకు చెప్పారని తెలిపారు. ఆ పద్ధతుల్లోనే అంతిమయాత్ర జరిగిందన్నారు. ఆంధ్ర స్టీల్ కంపెనీలో పనిచేసిన సమయంలో సిఐటియులో చేరి కార్మిక హక్కులపై పోరాటంలో ముందుండేవారన్నారు. దుర్గానగర్‌లో డివైఎఫ్ఐ, భవన నిర్మాణసంఘాలను ఏర్పాటుచేశారని తెలిపారు. ప్రజాట్యామండలిలో కళాకారునిగా గజ్జకట్టి, డప్పుకొట్టి పాటలుపాడేవారని తెలిపారు. భార్య అసిరమ్మను ఐద్వాలోనూ, సిపిఎంలో చేర్పించి ఇద్దరూ కలిసి దుర్గానగర్ గ్రామ ప్రజల సమస్యలపై పనిచేశారన్నారు. నిజాయతీపరుడు అప్పలస్వామి అన్నారు. ఆర్‌టిసి ఉద్యోగం చేస్తూ కూడా పార్టీ పనిలో ఉంటూ గ్రామంలో ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేశారని తెలిపారు. ఆయన ఆశయసాధనకు మనమంతా పనిచేసినప్పుడే అప్పలస్వామికి మన మిచ్చే అసలైన నివాళి అని పేర్కొన్నారు.

సిపిఎం సీనియర్ నాయకులు యువిఎస్ఎన్.వర్మ మాట్లాడుతూ, ఎన్ని కష్టాలు వచ్చినా తట్టుకొని చివరి వరకు సిపిఎంలోఉండి ప్రజల మనిషిగా అప్పలస్వామి నిలచాడన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ, ప్రజలు, కార్మికులపై ప్రభుత్వాలు వేస్తున్న భారాలను తగ్గించాలని సిపిఎం చేసిన పోరాటాల్లో పాల్గొంటూ ప్రజల మనిషిగా అప్పలస్వామి నిలిచాడన్నారు. సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు మాట్లాడుతూ, అప్పలస్వామి మృతి పార్టీకి, దుర్గానగర్ ప్రజలకు తీవ్ర లోటని అన్నారు. ఈ సభలో అప్పలస్వామి భార్య అసిరమ్మ, కుమార్తెలు చైతన్య, సంతోషి, అల్లుళ్ల గణేష్, శ్రీకాంత్, తమ్ముడు సింహాచలం, ఆర్‌టిసి యూనియన్ నాయకులు తులసీరావు, సిఐటియు జిల్లా నాయకులు జి.పొలేశ్వరరావు, ఎస్.జ్యోతీశ్వరరావు, పి.మణి, ఐద్వా రాష్ట్ర నాయకులు ఆర్.విమల, దుర్గానగర్ ఐద్వా నాయకులు పి.వరలక్ష్మి, సిపిఎం జోన్ నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, వి.బాబూరావు, ఎ.సత్యారావు, కె.పెంటారావు, ఎల్.కృష్ణ, డివైఎఫ్ఐ జోన్ కార్యదర్శి ఎస్.వాసు పాల్గొన్నారు. అప్పలస్వామిపై ప్రజానాట్యమండలి నాయకులు నీలకంఠారావు పాడిన ఎర్రజెండా ముద్దు బిడ్డ, వేగుచుక్క కన్నీటి జోహార్లు పాటతో సభలోని వారంతా కన్నీటి పర్యంతమయ్యారు.

సంస్మరణ సభలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

పార్టీ కోసం కష్టపడిన వారికి అండగా ఉంటా...

గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి -గాజువాక : గడిచిన 15 సంవత్సరాలుగా పార్టీ కోసం శ్రమిస్తున్న వారికి సముచిత స్థానం కల్పించే బాధ్యత తీసుకుంటానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, గాజువాక వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ హామీ ఇచ్చారు. టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన పార్టీ ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ శ్రేణులు కలిసి పనిచేస్తే మన విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. ప్రత్యేక పరిస్థితులు, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో తనను ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారని వెల్లడించారు. గుడివాడ, తిప్పల కుటుంబాలకు మూడు తరాల రాజకీయ అనుభవం ఉందన్నారు. పవన్‌కల్యాణ్‌పై నాగిరెడ్డి పోటీ చేసినప్పుడు మింది నుంచి మంచి మెజార్టీ తీసుకొచ్చి నాగిరెడ్డి విజయానికి సహకరించామని చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి మాట్లాడుతూ, జండా పట్టుకుని పనిచేసే కార్యకర్తలను అమర్‌నాథ్ ఎప్పటికీ గుర్తుంచుకుంటారని, వారికి మేలు చేస్తారని చెప్పారు. వర్గ విభేదాలు మాని నాగిరెడ్డి నాయకత్వంలో కలిసి పనిచేద్దామన్నారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ, అమర్‌నాథ్ గెలిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. తిప్పల దేవన్‌రెడ్డి మాట్లాడుతూ, పార్టీ టికెట్ ఇచ్చిన అభ్యర్థి విజయానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, వైసిపి నాయకులు గుడివాడ లతీష్, పల్లా చినతల్లి, భోగది సన్నీ, ధర్మాల శ్రీనివాస్ రెడ్డి, సిరట్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గుడివాడ అమర్‌నాథ్

పలువురు కార్పొరేటర్లు డుమ్మా..

ఈ సమావేశానికి గాజువాకకు చెందిన పలువురు వైసిపి కార్పొరేటర్లు డుమ్మాకొట్టారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కూడా హాజరుకాలేదు.

హోమియో వైద్య శిబిరం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యాన సంస్థ కార్యాలయం వద్ద ఆదివారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు టి.జగన్నాథరావు, టిజె.మోహన్ సుమారు వంద మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ముందుగా వైద్య శిబిరాన్ని ఫౌండేషన్ చైర్మన్ కె.శ్రీరామచంద్రమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కెఎస్ఎన్.మూర్తి, కె.చంద్రశేఖర్, కెవి.భానోజీరావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చెట్టును ఢీకొన్న వాహనం

ఒకరు మృతి, మరొకరికి గాయాలు

ప్రజాశక్తి- పెదబయలు: విశాఖపట్నంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభకు వెళ్లి తిరుగు ప్రయాణంలో అపశృతి చోటు చేసుకుంది. స్థానిక ఏఎస్ఐ బొబ్బిలి లక్ష్మణరావు ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం.. ముంచింగిపుట్టు మండలం నుండి హారాభిర్ గ్రామానికి చెందిన కొందరు బొలెరా వాహనంలో విశాఖపట్నం కాంగ్రెస్ సభకు వెళ్లి వస్తున్నారు. పెదబయలు మండలం అరడకోట పంచాయతీ సమీపంలోని శివాలయం ఎదురుగా ఉన్న తాటి చె ట్టును ఢీ కొట్టడంతో వంతల లవకుశ (51) అక్కడికక్కడే మృతి చెందగా వసంతల సీతారాం తలపై బలమైన గాయాలు కావడంతో అల్లూరి జిల్లా ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. మృతదేహానికి పంచనామ అనంతరం బంధువులకు అప్పగించడం జరిగిందని ఏఎస్ఐ తెలిపారు.

మంటల్లో చిక్కుకుని చెరుకు రైతు దుర్మరణం

ప్రజాశక్తి - బుచ్చయ్య పేట : చెరకు చెత్తకు పెట్టిన నిప్పు రాజుకుని, ప్రమాదవశాత్తు అంటుకోవడంతో రైతు దుర్మరణం పాలైన ఘటన ఆదివారం మండల కేంద్రం బుచ్చయ్యపేటలో చోటుచేసుకుంది. వివరాలివి. బుచ్చయ్యపేటకు చెందిన సుంకర పోతురాజు(68) అనే రైతు తన పొలంలోని చెరుకు నరికేయగా మిగిలిన చెత్తకు ఆదివారం నిప్పుపెట్టారు. విపరీతంగా గాలివీయడంతో, మంటలు ఇతర పొలాలకు వ్యాపించడంతో వాటిని ఆర్పే క్రమంలో ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకుని తీవ్రంగా గాయపడి మృత్యువాత పడ్డాడు. దీనిపై మృతుని కుమారుడు సుంకర రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలిపారు.

తల్లీకూతురు అదృశ్యం

ప్రజాశక్తి- మధురవాడ : పోతిన మల్లయ్యపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో తల్లీకూతురు అదృశ్యమైనట్లు పిఎం.పాలెం సిఐ వై.రామకృష్ణ తెలిపారు. సిఐ కథనం ప్రకారం... జివిఎంసి ఐదో వార్డు పరిధి బోయపాలెం స్వచ్ఛభారత్ నగర్‌కు చెందిన జి.రాంబాబు, భార్య భవాని, రెండేళ్ల కుమార్తె కౌసల్యతో పాటు అత్తమామలతో కలిసి నివాసముంటున్నాడు. ఈ నెల 13న ఉదయం రాంబాబు విధులకు వెళ్లాడు. అత్తమామలు కూడా కూలి పనికి వెళ్లిపోయారు. సాయంత్రం వారంతా ఇంటికి వచ్చేసరికి తాళం వేసి ఉంది. భవాని, కుమార్తె కౌసల్య కనిపించలేదు. ఎక్కడ వెతికినా ఆచూకీ లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాంబాబు ఫిర్యాదు మేరకు హెచ్‌సి శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా అనంతుని పెళ్లిరాట

ప్రజాశక్తి-పద్మనాభం : అనంతపద్మనాభస్వామి పెళ్లిరాట మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పద్మనాభం గ్రామంలో ఉన్న అనంతపద్మనాభం స్వామి తిరుకళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని పెళ్లిరాటను ఇఒ నానాజీబాబు ఆధ్వర్యాన ఆలయ పురోహితులు సీతారామాంజనేయులు, వేదపండితులు నిర్వహించారు. కుంతీమాధవస్వామి ఆలయంలో ఉన్న శ్రీదేవిభూదేవి సమేతుడైన అనంతుని ఉత్సవ విగ్రహాలను ఆలయ ప్రాంగణంలో ప్రదక్షిణ అనంతరం గాలి గోపురం వద్ద పెళ్లి రాట ఉత్సవాన్ని ఏర్పాటుచేశారు. గ్రామంలోని మహిళలు ఆదిక సంఖ్యలో పాల్గొని ఉత్సవానికి సంబంధించి నేరేడు కొమ్మ, తిరగళ్లు, రోకళ్లతో పసుపుకొమ్ములను దంచారు. ఈ నెల 20 నుంచి జరుగునున్న కల్యాణోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాలాడ పాప, పద్దు దంపతులు, బి.సన్యాసినాయుడు, సుంకర నారాయణరావు, టి.పైడిరాజు, మొకర సన్నిబాబు, జి.పద్మనాభం, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పనగర్‌లో బల్లల పండగ

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 51వార్డు అయ్యప్పనగర్‌లో శ్రీ వెంకటేశ్వర రజక సమైఖ్య సేవా సంఘం ఆధ్వర్యాన బల్లల పండగను నిర్వహించారు. 51వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణతో కలిసి ఉత్తర నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు ఈ పండగలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి శైలేష్, కృష్ణారావు మాస్టర్, అమర్‌రెడ్డి, తిరుమలరావు, దమయంతి, శ్యామ్, రత్నం, వి.వరలక్ష్మి, అప్పారావు మాస్టర్, గణేష్, చిన్ని, భాను, మడక సూరిబాబు, కె.అచ్చిబాబు, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ ఎన్ఎన్.రాజు, వేదికపై డాక్టర్ నిహాల్, కామేశ్వరరావు

నిద్రలేమి అనారోగ్య హేతువు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నిద్రలేమి వల్ల అనేక రోగాలు చుట్టుముట్టే అవకాశం ఉందని, గుండె జబ్బు బారినపడే వీలుంటుందని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఎన్ఎన్.రాజు అన్నారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కౌసల్య కౌన్సిలింగ్ సెంటర్ సహకారంతో ప్రపంచ నిద్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నిద్రలేమి, కలత నిద్ర అంశంపై మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో నిద్ర ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంటుందన్నారు. అందరికీ కడుపునిండా తిండి, కంటి నిండా నిద్ర తప్పనిసరి అన్నారు. నిద్ర లేకపోతే శాంతి లభించదన్నారు. అందుకే ప్రతి మనిషికి రోజులో 7 నుండి 8 గంటలు నిద్ర అవసరమన్నారు. నిద్ర వల్ల శరీరంలో అనేక మార్పులు వస్తాయని తెలిపారు. నిద్రలో మెదడు ప్రధాన భూమిక నిర్వహిస్తుందన్నారు. నిద్రలేమి వల్ల ఏకాగ్రత లోపించడం, జ్ఞాపక శక్తి తగ్గడం, దిగులు, ఆందోళనతో పాటు బిపి, సుగర్ నియంత్రణలో లేకపోవడం వంటి స్థితి కలగవచ్చున్నారు. హార్ట్ ఎటాక్, పక్షవాతం వంటి రోగాలకు దారితీయవచ్చని హెచ్చరించారు. మంచి నిద్రకు తీసుకోవలసిన సలహాలను వివరించారు. కౌసల్య కౌన్సిలింగ్ సెంటర్ నిర్దేశకుడు డాక్టర్ ఎన్‌జి,నిహాల్ మాట్లాడుతూ నిర్దిష్ట సమయానికి నిద్రకు ఉపక్రమించడం, పౌష్టిక ఆహారం తీసుకోవడం, రెండు కిలోమీటర్లు నడవడం, టీ, కాఫీ, మద్యం వంటి ఉత్ప్రేరకాలను తీసుకోకపోవడం, కొంత చీకటి గదిలో నిద్రించడం వంటి సలహాలను పాటించాలని కోరారు. అలాగే మొబైల్, టీవి అతిగా వినియోగించడం నిద్రాభంగానికి దారి తీస్తుందని తెలిపారు. కార్యక్రమానికి ప్రజా ఆరోగ్య వేదిక అధ్యక్షులు టి.కామేశ్వరరావు అధ్యక్షత వహించారు.

మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి -గాజువాక : పదోతరగతి పరీక్షల్లో మంచి మార్కులతో అందరూ ఉత్తీర్ణత సాధించాలని భాస్కర్ విద్యా నికేతన్ పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు విద్యార్థులకు సూచించారు. చట్టివానిపాలెంలోని భాస్కర్ విద్యా నికేతన్‌లో ఆదివారం 10వ తరగతి విద్యార్థుతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. పరీక్షలు ఎలారాయలో, పరీక్ష హాల్‌లో ఎలా ఉండాలో విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరికీ పరీక్షలు రాయడానికి అట్టలు, స్కేళ్లు అందజేశారు.

షిప్‌యార్డ్ కార్మికుల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - ములగాడ : హిందుస్థాన్ షిప్‌యార్డ్ టిఎన్‌టియుసి కార్మికుల సర్వసభ్య సమావేశం ఆదివారం సింహాచలం శ్రీకృష్ణ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గణబాబు, టిఎన్‌టియుసి విశాఖ జిల్లా సెక్రెటరీ నక్క లక్ష్మణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, హిందుస్థాన్ షిప్‌యార్డు కార్మికులకు అండగా ఉంటానన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. షిప్ యార్డ్ టిఎన్‌టియుసి గౌరవాధ్యక్షులుగా రమణ, అధ్యక్షులుగా ఉరుకూటి మురళీధర్, సెక్రటరీగా సిహెచ్.రాము, కోశాధికారిగా ఎం.మహేష్, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా కె.ఆదిబాబు, ఎగ్జిక్యూటివ్ బాడీని ఎన్నుకున్నారు. తారకరత్న వెల్ఫేర్ చైర్మన్‌గా జె.జగదీష్‌కుమార్, ప్రచార కమిటీ చైర్మన్‌గా ఇ.కూర్మారావు, ఫ్యాక్టరీ కమిటీ చైర్మన్‌గా కన్నబాబును ఎన్నుకున్నారు. ఎంవి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజలకు వివరించండి

ప్రజాశక్తి- కశింకోట : వైసిపి పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి, ఓటేయాలని ప్రజలను అభ్యర్థించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ అన్నారు .ఆదివారం ఉగ్గినపాలెం మలసాల కిషోర్ గెస్ట్ హౌస్ దగ్గర నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, రానున్న ఐదేళ్లు ప్రజాసేవకునిగా పనిచేస్తానని, తనకు ఓట్లేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు, ఎంపిపి కలగ లక్ష్మీ గున్నయ్య నాయడు, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్‌రాజు ఎఎంసి చైర్మన్ గొల్లివిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - భీమునిపట్నం : సోమవారం నుంచి జరిగే పదో తరగతి పరీక్షలకు మండలం, జివిఎంసి పరిధిలో 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఇఒ ఎం.శివరాణి తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, పరీక్షా కేంద్రానికి ఉదయం 8.45 గంటలకే చేరుకోవాలని వివరించారు. 22 జెడ్పీ, గురుకుల, ఉన్నత పాఠశాలల నుంచి 709 మంది బాలికలు, 495 మంది బాలురు, మొత్తంగా 1204 మంది, 18 ప్రైవేట్ పాఠశాలల నుంచి 557 మంది బాలికలు, 848 మంది బాలురు, మొత్తంగా 1405 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో తాగు నీరు, విద్యుత్, తగినంత ఫర్నిచర్ సదుపాయాలు ఇప్పటికే కల్పించినట్లు వివరించారు. వైద్య శాఖ ఆధ్వర్యాన సిబ్బంది, మందులు అందుబాటులో ఉంటాయని వివరించారు.

పద్మనాభం : మండలం 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లూ చేసినట్లు చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ ఏడాది 702 మంది విద్యార్థులు నాలుగు పరీక్ష కేంద్రాల్లో రాయనున్నారని ప్రకటించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు.

మారేడుమిల్లి: : ఈ నెల 18 నుంచి 30 వరకు మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మారేడుమిల్లి ఎంఇఒ బళ్ల తమ్మారావు తెలిపారు. మండలంలో మొత్తం 338 మంది బాలబాలికలు టెన్త్ పరీక్షలు రాయబోతున్నారన్నారు. వీరికి మారేడుమిల్లి బాలురు గురుకుల పాఠశాల, బోదులూరు బాలికల ఆశ్రమ పాఠశాలలో రెండు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

విఆర్.పురం: . మండలంలోని విఆర్ పురం జెడ్‌పి హైస్కూల్, సున్నంవారి గూడెం ఎహెచ్ఎస్ రెండు కేంద్రాల్లో సోమవారం నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, వైద్యశిబిరం, మరుగుదొడ్లు, ఇతర ఏర్పాట్లు చేశారు. పరీక్షల పర్యవేక్షణకు 19మంది ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరెంటిండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించామన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

రాజవొమ్మంగి: మండలంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్నిఏ ర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఒ-2 సూరారెడ్డి తెలిపారు. టెన్త్ పరీక్షలకు మండలంలోని రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాల, సింగంపల్లి ఆశ్రమ పాఠశాల మూడు పరీక్షా కేంద్రాల్లో 10 పాఠశాలలకు చెందిన 439 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు, పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు, వైద్యం, ఫర్నిచర్ ఇతర సౌకర్యాలన్నీ కల్పించినట్లు తెలిపారు.

సీలేరు: మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పది పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని చీఫ్ సూపరెంటిండెంట్ హేమచంద్ర వెల్లడించారు. సీలేరు పరీక్ష కేంద్రంలో ఎపి గురుకుల పాఠశాల, డిఎవి పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 127 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. డిపార్ట్‌మెంట్ అధికారిగా సాగిన వెంకటరమణ వ్యవహరించనున్నారు.

నైస్ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకం

ప్రజాశక్తి -ములగాడ : శ్రీహరిపురం కోరమండల్ వద్ద ఉన్న జివిఎంసి గ్రౌండ్ నైస్ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. సాగర్ దుర్గ గుడి వద్ద అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ ఆధ్వర్యాన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 60వ వార్డు కార్పొరేటర్, నైస్ వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పివి సురేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వాకింగ్ ఆరోగ్యానికి మంచిదన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నైస్ వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా పివి సురేష్‌ను మరోసారి ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాండ్రంగి జయరాజునాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాసరావు జనరల్ సెక్రటరీగా నెహ్రూ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ప్రసాద్, మోహన్, వైస్ ప్రెసిడెంట్‌లుగా సాంబశివరావు, నారాయణరావు, సెక్రటరీలుగా చిన్న, ప్రసాద్, ట్రెజరర్లుగా సూర్యారావు, శేఖర్, ముఖ్య సలహాదారులుగా బుల్లబ్బాయ్, టిఎస్.రావు, డి.నూకరాజు, సత్యనారాయణ, గోపిరాజు, రామకృష్ణ, చిన్న, నాగు, దుర్యోధనరావు ఎన్నికయ్యారు.

వేసవిలో పక్షుల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి -అనకాపల్లి : వేసవిలో పక్షుల సంరక్షణ అందరి బాధ్యత కావాలని రాష్ట్ర జీవ వైవిధ్య, సంరక్షణ అవార్డు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ పిలుపునిచ్చారు. దీనికోసం పక్షి గూళ్లు, తాగునీటికి మట్టిపాత్రలు, దాణా ఏర్పాటు చేయాలని కోరారు. ఆదివారం ్ల గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు దేవాలయాల్లో ధాన్యపు కుంచులు, నీటి పాత్రలు, పక్షి గూళ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండుటెండలకు పెరిగే ఉష్ణోగ్రతలతో వేసవితాపాన్ని తట్టుకోలేక కొన్ని పక్షిజాతులు అంతరించే ప్రమాదం వుందని, వాటి సంరక్షణకు పదేళ్లుగా తమవంతు బాధ్యతగా వీటిని అందజేస్తున్నామన్నారు.

గ్రీన్‌క్లబ్ సేవల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సత్యనారాయణ, ఆళ్ల నాగేశ్వరరావు, విల్లూరి పైడారావ్, చిన్నస్వామి డాక్టర్ గణేష్, డాక్టర్ రాజేష్, బి వినోద్‌కుమార్, ఆర్‌టిసి సత్యనారాయణ పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న న్యాయసాధన సభ విజయంపై కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం విజయ రెసిడెన్సీలో జిల్లా కాంగ్రెస్ నేతల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిజెపితో పొత్తు కట్టిన టిడిపి, జనసేనలను ఓడించాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఐ.ఆర్.గంగాధర్, నేతలు తనకాల అనంతరావు, ఎమ్.వి.ఆర్.రాహుల్, మలపరెడ్డి కోటేశ్వరరావు, కాళ్ళ సత్యనారాయణ, దాసరి సంతోష్, కటుమూరి నూక అప్పారావు, సనేడ గజ్జాలు, బొంతు రమణ, ఎమ్.చక్రవర్తి పాల్గొన్నారు.

విద్యార్థులతో సంస్థ ప్రతినిధులు

కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - నక్కపల్లి : కేన్సర్‌పై నక్కపల్లి మండంలోని వేంపాడులో మానవ సేవ సంస్థ ఆధ్వర్యాన అవగాహన కల్పించారు. స్త్రీ, పురుషుల్లో వచ్చే కేన్సర్ల రకాలను ప్రతినిధులు వివరించారు. హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారు. పలువురికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

వైసిపిలోకి చేరికలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి 19వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి సూరాడ వెంకటలక్ష్మి దాస్ సమక్షంలో పలువురు టిడిపి కార్యకర్తలు ఆదివారం వైసిపిలో చేరారు. వారికి వైసిపి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి.సత్యనారాయణ పార్టీ కండువాలు మెడలో వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సూరాడ దాసు, వాడమోదుల గణేష్, బెహరా వసంత తదితరులు పాల్గొన్నారు. 22వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి పీతల గోవింద్ సమక్షంలో రాజీవ్ నగర్ ప్రాంతానికి చెందిన వంద మంది వైసిపిలో చేరారు. వారికి పార్టీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి.సత్యనారాయణ, గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉమర్, శ్రీకాంత్, ఎల్లాజీ, జగదీష్, శ్రీను, గణేష్ పాల్గొన్నారు.

వైసిపి అవినీతి, అక్రమాలను ఎండగట్టండి

ప్రజాశక్తి-అనకాపల్లి : సోషల్‌మీడియా వేదికగా సిఎం జగన్, వైసిపి ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, నియోజకవర్గంలో వెయ్యిమందితో సోషల్‌మీడియా టీం ఎంతో ఉత్సాహంగా పనిచేస్తోందన్నారు. వైసిపి అసత్యప్రచారాలను తిప్పికొట్టడంతోపాటు ఉమ్మడి అభ్యర్థుల విజయానికి ప్రచారాన్ని విస్తృతం చేయాలన్నారు. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోలోని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యేగా కొణతాల రామకృష్ణ విజయానికి పనిచేయాలన్నారు. పార్టీ విజయంలో సోషల్ మీడియా వారియర్స్ కీలకభూమిక పోషించాలని పీలా గోవింద పిలుపునిచ్చారు.

'స్పందన' రద్దు

ప్రజాశక్తి-అనకాపల్లి : సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలును దృష్టిలో పెట్టుకుని, ఎన్నికలు ముగిసే వరకు ప్రతిసోమవారం నిర్వహించిన స్పందనను రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోనిప్రజలు గమనించి, దరఖాస్తులు, ఫిర్యాదులతో కలెక్టరేట్‌కు రావొద్దని కోరారు.

డంపింగ్ యార్డ్ తరలింపులో విఫలం

ప్రజాశక్తి-అనకాపల్లి : పట్టణం నడిబొడ్డున ఉన్న డంపింగ్‌యార్డు తరలింపులో స్థానిక అధికారపార్టీ నేతలు, వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పాత్రపల్లి వీరు యాదవ్ ఆరోపించారు. ఆదివారం జివిఎంసి జోనల్ కార్యాలయంలోని డంపింగ్‌యార్డు వద్ద ప్లకార్డులతో నిరసన చేపట్టారు.ఐదేళ్లుగా ధర్నాలు, నిరసనలు, దీక్షలు, ఫిర్యాదులు, వినతులిచ్చినా తమకేమీ పట్టనట్లు అనకాపల్లిని అందాలపల్లి చేస్తానన్న స్థానిక ఎమ్మెల్యే, మంత్రి గుడివాడ అమర్‌గానీ, స్థానిక ఎంపీ బివి.సత్యవతిగానీ ఇసుమంతైనా స్పందించకపోవడం విచారకరమన్నారు. విపక్షంలో ఉన్నపుడు ఎన్నో సవాళ్లు విసిరిన వైసిపి నేతలంతా అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లపాటు దీని ఊసెత్తలేదని, దీనికి తగిన ప్రతిఫలం తప్పదని హెచ్చరించారు.